# మంచు తెరలు

## గరిమెళ్ల కామేశ్వరీదేవి

"బేబి ! బేబి"

కూతుర్ని పెద్ద గొంతుకతో పిలిచింది కమల. చాలా విచిత్రంగా వుంది. ఎలా మాయమయినట్టు ఎంతకీ కన్పించదేం. కమల వెతుకుతున్నది ఒక ప్లాస్టిక్ సంచి. అందులో కమలకొన్న చీర బిలు వున్నాయి. చెల్లెలు సరోజ మ్యారేజి ఆనివర్సరీకి తమ తరపున కానుకగా కొన్నది. ఎనిమిది వందలు ఖరీదుచేసే పోచంపల్లి జరిచీర. ఎంతో శ్రమపడి సెలక్టు చేసింది. సరోజకి ఇష్టమైన రంగుల కాంబినేషన్‌కి కమలకి నచ్చిన డిజైన్‌కి సరిపోయే కలయికకు ప్రతిరూపం ఆ చీర. దాని కోసం ఏడుషాపులు తిరిగింది.

కమల ఆలోచనలు సరోజ మీదకి మళ్ళాయి. ఆ రంగుల పొందికతో వున్న చీర అన్ని సందర్భాలకు సరిపోదు. సరోజకి ఇన్నేళ్లు వచ్చినా ఏమీ తెలియదు. ఈ విషయంలో సరోజకి ఇంకా కమల సహాయం అప్పుడప్పుడూ అవసరపడుతూ వుంటుంది. కమల తను చేస్తున్న అసలు విషయం మర్చింది.

"ఏం మమ్మీ పిలిచావు"

బేబి పిలుపుతో మళ్ళీ ఈ లోకంలోకి వచ్చింది. తన ఆలోచనలు కొద్ది క్షణాలు పట్టాలు తప్పాయని గ్రహించింది.

"ఏం నేనంటే అంత అలక్ష్యంగా వుందా? గంట్రకితం పిలుస్తే ఇప్పుడా రావటం" బేబిని గదమాయించింది కమల.

"అదేంటి మమ్మీ! నువ్వు పిలవగానే చప్పున వచ్చాను"

"అది సరే సరోజ పిన్నికి కొన్న చీర చూశావా? నిన్నరాత్రి ఈ టేబుల్‌మీద పెట్టినప్పుడు నువ్వు డ్రాయింగ్ రూంలోనే కూర్చున్నావు కదా"

ఈ ప్రశ్న అడిగి సమాధానం కోసం ఎదురు చూడకుండా కమల సోఫాసెట్టు క్రిందా, కుషన్స్ ఎత్తి చూడటం ప్రారంభించింది. కొన్ని నిముషాలు గడిచాయి. అంతు చిక్కటం లేదు. బేబి జవాబు చెప్పదేం.

వెనక్కి తిరిగి చూసింది. బేబి గుమ్మం దగ్గరే నిలబడిందిగాని కామిక్ పుస్తకంలో పూర్తిగా మునిగిపోయింది. ఈ ధ్యాసే లేదు ఎందుకు అక్కడికి వచ్చిందో పట్టింపు లేదు.

కమల చిరాకు క్షణక్షణానికి ఉష్ణోగ్రతకి పాదరస మట్టంలా పెరిగిపోతున్నది. బేబి దూరంగా వుంది గాబట్టి సరిపోయింది. లేకుంటే ఒక దెబ్బ పడేదేమో.

"బేబి !"

ఉరిమింది. ఆ సింహగర్జనకి లేడిపిల్లలా అయిపోయింది బేబి. చప్పున పుస్తకం వెనక్కి దాచేసింది. ద్వారబంధానికి అతుక్కుపోతూ దీనంగా కమలవైపు చూసింది. క్షమించమంది మూగ భాషలో. ఆ చూపుల్లో భయం కన్పిస్తున్నది. ఇంకేమైనా అంటే ఏడ్చే పరిస్థితిలో వున్నట్టు స్పష్టం అవుతున్నాది.

"సరోజ పిన్నికి కొన్నచీర ఈ టేబిలు మీద పెట్టాను. ఇప్పుడు కన్పించటం లేదు. దాన్ని గురించే నిన్ను పిల్చాను"

గొంతు తగ్గించి అడిగింది కమల. లేకపోతే బేబి ఏడ్పు మొదలుపెట్టి అసలు జవాబు చెప్పదని భయం.

బేబి తలవూపటం మొదలుపెట్టిన తరవాత ఏదో జ్ఞాపకం వచ్చినట్టుంది. ఆ పని విరమించింది.

"జ్ఞాపకం వచ్చింది మమ్మీ! ప్రొద్దున డాడీ ఆఫీసుకి వెళ్తూ ఆ చీరని బ్రీఫ్‌కేస్‌లో పెట్టుకోడం చూశాను."

ఈ మాటలు అంటూ కామిక్ పుస్తకం వెనక నుంచి ముందుకి వచ్చింది మమ్మీకి కావలసిన సమాచారం అందజేశానని ధీమా.

బేబి చెప్పిన మాటలు వింటూనే కాళ్ళక్రింద భూమి జారిపోతున్నట్లనిపించింది కమలకి. కమలలో కొన్నిరోజుల క్రితం మొలకెత్తిన అనుమాన బీజం యదార్థరూపం దాల్చిందన్న మాట. సారధి కమలకి చెప్పకుండా రహస్యంగా ఆ చీర ప్యాకెట్ తీసుకువెళ్ళడంలో అంతరార్థం ఎవ్వరికీ తెలియకూడదనేగా. అంటే ఈ చీర సారధికి ఇష్టమైన వారికి చేరడానికి ఈ విధంగా గడపదాటింది.

గత నెలరోజుల్లో రెండుమూడు సార్లు సారధి ఆఫీసునుంచి వస్తూ కన్పించిన తీరు, మాట్లాడిన తీరు కమలకి సందేహం రుజువు చేస్తున్నట్లు కళ్ళ ముందు ప్రత్యక్షమైనాయి. ఈ పరిస్థితిలో సారధిని ఎవరైనా తీక్షణంగా చూస్తే ఆదే అనుమానం తప్పకుండా కల్గుతుందనిపించింది కమలకి ఆ ఇల్లూ, ఆ వాతావరణం సారధిలో కొంత అసంతృప్తి కల్గిస్తున్నట్టుగా కన్పించాడు. అంటే ఈ ఇల్లు, ఈ కుటుంబంకన్నా ఆఫీసు వాతావరణంలో హాయి వుంటుందనా ఆ భావన.

కమల ఆలోచనలు మరో మెట్టు ఎక్కాయి. అయితే సారధి స్నేహితుడు శేఖర్ చెప్పిందాంట్లో నిజం వుందన్నమాట. శేఖర్ రెండు వారాల క్రితం సారధి ఇంటికి వచ్చిన సంఘటన కమల కళ్ళముందు విడియో రికార్డులాగ నిలచింది.

* * *

ఆ రోజు శలవుదినం. ప్రొద్దున్నే శేఖర్ వచ్చాడు. బజారుకి వెళ్తున్నట్టున్నాడు చేతిలో ప్లాస్టిక్ సంచి వుంది.

"ఏం శేఖర్‌గారు! చాలరోజుల తరువాత వచ్చారు. ఏది మీ భార్య మంజుల. పుట్టింటికి

తను ఈ క్రొత్త మనిషికంటే ఏ కోణంలో చూసినా ఎన్నోరెట్లు ఆధిక్యతలోవుంది. మరి సారధి ఆమె ఆకర్షణికి లోనవ్వడానికి కారణం ఏమిటో? శేఖర్ చేసిన పరిహాసంలో నిజంవుందా? సారధి గుర్తొచ్చాడు....

వెళ్తానంది వెళ్ళిందా?" కమల శేఖర్‌ని పలుక రిస్తూ అడిగింది

"మంజుల వచ్చే ఆదివారం వెళ్తున్నది వాళ్ళ అమ్మగారి వూరికి. ప్రయాణానికి రోజుకోసారి పెట్టెలో బట్టలు సర్దటం, బయటికి తియ్యడం తోటి ఆవిడకి టైము సరిపోవటంలేదు. పుట్టింటికి ఏం తీసుకెళ్ళాలా అని ఆవిడకి తర్జనభర్జనలు. అందరిని మెప్పించాలి. తను దర్పంగా కన్పించాలి. ఇటువంటి వగైరా వగైరా హంగులతో సతమతమైపోతున్నది. నాతో మాట్లాడటానికి కూడా తీరుబాటు లేదు మంజులకిప్పుడు ఇక ఇంటిలోంచి బయటికి కాలుపెట్టటం ఇప్పట్లో జరిగే పని కాదు మీ ఇంటికి వచ్చేది వూరి నుంచి తిరిగి వచ్చిన తరువాతే అన్నట్లు సారధి ఏడి? ఇంట్లో వున్నాడా లేకపోతే సెలవు కదా అని తెల్లారే చక్కెర్లు కొడుతున్నాడా" శేఖర్‌నవ్వుతూ అడిగాడు.

"అదేంలేదండి. ఆయన ఇప్పుడే స్నానంచేసి డ్రస్సు వేసుకుంటున్నారు. ఇప్పుడే వచ్చేస్తారు. మీరు కూర్చోండి. ఈలోగా నేను కాఫీ పట్టుకు వస్తాను. ఇవాల్టి న్యూస్‌పేపర్ ఆ టేబిల్ మీద వుంది"

కమల వంటగది గడప దాటుతుండగానేఇంకో ద్వారంనుంచి సారధి బయటపడ్డాడు. స్నానం చేసి నీటుగా తయారయ్యాడు. నీలి చారల షర్టు కాఫీరంగు ప్యాంటు టక్‌చేసుకుని కాజ్యువల్ వేర్ సాండల్స్ వేసుకున్నాడు. కాస్త ఇంపోర్టెడ్ సెంటు సువాసని చుట్టుప్రక్కల వాతావరణం లోనికి ప్రవేశపెట్టాడు.



"గుడ్‌మార్నింగ్ శేఖర్. ఏమిటి తెల్లారే పలకరింపులు. ఏమైనా విశేషం వుందా?"

"గుడ్‌మార్నింగ్ సారధి! మా ఆవిడ వూరి ప్రయాణం సందర్భంలో కాస్త షాపింగ్‌కని బయలుదేరాను, చాలా రోజులయింది కదా మీ ఇంటికివచ్చి. అందుకని ఇక్కడ ఒకచిన్న హాల్టు. ఎక్కడికో బయలుదేరినట్టు వున్నావు. శెలవు రోజుల్లో గడప దాటనివాడివి ఇంతలా తయారయ్యావంటె ఏదో విశేషం వుండాలే. అయినా కారణం చెప్పొద్దులే. నాకు తెలుసుకోవాలని కుతూహలం లేదు".

ఈ మాటలు శేఖర్ ముగించకముందే కమల రెండు కప్పుల కాఫీతో ప్రత్యక్షమైంది. కాఫీలందిస్తూ "మీరు మా వారిదగ్గరనుంచి ఏదో ఆరా తీస్తున్నట్టున్నారు. అది తరువాత చేద్దురుగాని చల్లారక ముందే కాఫీ సేవించండి. నేను అనుమానిస్తున్నట్టుగా మధ్యలో గ్యాస్ అయిపోయింది. మళ్ళీ కిరోసిన్ స్టవ్ వెలిగించాలంటే ఆలస్యమవుతుందని అలాగే పట్టుకుని వచ్చాను" అంటూ భర్త వైపు తిరిగి "కాస్త గ్యాసు వాడికి చెబ్దురూ వెంటనే పంపించమని" ఈ మాటలు అంటూనే కమల వంట యింటిలోకి వెళ్ళిపోయింది.

సారధియింట్లో ఎవరైనా డ్రాయింగ్ రూమ్‌లో మాట్లాడుకుంటే వంటయింట్లోకి స్పష్టంగా వినిపిస్తాయి. ఈ రోజుల్లో డ్రాయింగ్ కమ్ డైనింగ్ రూమ్ అన్నది ఒక రివాజులా తయారైంది డైనింగ్ రూమ్ ప్రక్కనే వంటగది. ఎవరైనా డ్రాయింగ్ రూమ్‌లో వుంటే కమల వంటింట్లోంచే సంభాషణ సాగించడానికి ఏ మాత్రం శ్రమపడనక్కరలేదు.

సారధి, శేఖర్ ఏవో ఆఫీస్‌లో రాజకీయాల చర్చించుకుంటున్నారు. శేఖర్, సారధి ఒకే ఆఫీసులో పనిచేస్తున్నారు వాళ్ళవి వేరువేరు సెక్షన్స్ అయినా వాళ్ళపై అధికారి ఒక్కడే. ఆయనమీదే చర్చలు జరుగుతున్నది.

"ఏమైనా చెప్పుసారధి. ఈ ఆఫీస్ స్టాఫ్ షఫ్‌లింగ్‌లో అంతరార్థం నాకేం తెలియలేదు. నాపని తనకి నచ్చకపోతే నన్ను నా సీట్లోంచి మారిస్తే అర్థముంది. కానీ నా క్రింద పనిచేసే వారిని నాకు తెలియకుండా మార్చడంలో అర్థం ఏమిటి. నేను వారిమీద ఎప్పుడూ కంప్లైంట్ చెయ్యలేదే"

"నాకేం తెలుసు శేఖర్. ఈపని ఆయన ఎందుకు చేస్తున్నాడో మనతో చర్చించలేదు. చూద్దాం. దానివల్ల ఎంతమంచి జరుగుతుందో అంచనా వెయ్యలేని పరిస్థితి మనది".

"ఆయన మొహం! మంచి ఏమిటి జరిగేది. ఈయన ఛార్జి తీసుకున్న తరువాత ఈరెండు నెలలలో తనకంటె ముందు ఆ సీట్లో వున్నతుడంచే ఒక రకమైన అసూయ అని రెండు మూడు

ందిర్భాలలో బయటపడ్డాడు. ముందాయన రాబట్టుకున్న గౌరవం ఈయన పటం లేదని బాధ"

"ఏదో ఈయన వచ్చి రెండు నెలలయింది. ఈయనకి కూడా ముందాయన లాగ గౌరవం దొరకడానికి ఇంకాకాస్త టైము పడుతుంది".

"అది సరేలే సారధి ఆఫీసులో జరిగిన ప్రతి మార్పు వెనుక ఏదో గూడార్థం వుందని నా అనుమానం".

సారధికి ఏమీ అర్థం అయినట్టులేదు ప్రశ్నార్థకంగా శేఖర్ వేపు చూశాడు.

"తన మేనకోడల్ని లోపాయకారిగా మన ఆఫీసులో పని వేయించాడు. ఆవిడే నీకు కొత్తగా వచ్చిన పెర్సనల్ అసిస్టెంటు. నీ అసిస్టెంటుని నాకు పమ్మించి, నా అసిస్టెంటుని తను తీసుకొని తన అసిస్టెంటుని ఇక్కడి నుండి బదిలీ చేయించాడు. అర్థం అయిందా. ఆమె అతని దగ్గర పనిచేస్తే అందరూ అనుమానిస్తారని ఈమార్పులు చేశాడు కొన్ని నెల్లతరువాత జరిగే మార్పుతో ఆమె ఆయన దగ్గర పనిచేసేందుకు వీలుపడుతుంది. ఏదో దూరపు చుట్టంలే. మేనకోడలు వరస అవుతుంది. ఎంతైనాఘటికుడు. ఆలోచనాపరుడనే చెప్పుకోవాలి".

సారధి సాలోచితంగా నవ్వాడు శేఖర్ చేసిన ఈ విమర్శమీద ఇంకో ఆడమనిషి అన్నమాట చర్చకురాగానే కమలకి కూడా ఆసక్తి కలిగింది

శేఖర్ సోఫాలో నుంచి పైకి లేచినిలబడ్డాడు. అతను శెలవు తీసుకొనేటట్టున్నాడు. సారధి ఒక నిట్టూర్పు విడిచాడు తనకేమీ పట్టింపు లేనట్టుగా.

"అయినా సారధీ! నువ్వు అదృష్టవంతుడివనే చెప్పుకోవాలయ్యా ఒక అందమైన అమ్మాయినీ పర్సనల్ అసిస్టెంట్‌గా పొందావు. ఆవిడ చాల మాటకారి అట. పైగా చాల సోషల్‌గా, ఫ్రీగా కూడా వుంటుందట. నిజమేనా? తంతే బూర్లగంపలో పడ్డట్టు ఈ మార్పులన్నీ నీ చేర్పుకే అని చెప్పుకోవాలి. అందుకు నిదర్శనం ఈ పోయిన పెలరోజుల్లో నీ మొహంలో కొత్తకళలు స్పష్టంగా గోచరిస్తున్నాయి."

కమల డ్రాయింగ్ రూమ్‌లోనికి వెళ్ళింది. భర్తని అసూయ భరితమైన కళ్ళతో చూసింది అందులో నిజాన్ని తెలుసుకోవాలని ఆతృత కన్పిసున్నది. సారధి కాదంటాడేమోనని ఆశగా వుంది.


సారధి కమలవంక క్రీగంటుగా చూసి శేఖర్ బుజం మీద చెయ్యివేశాడు అతని మొహంలోకి చూస్తూ. కమలకి మాత్రం సారధి తన చూపుల నుంచి తప్పుకోడానికి ప్రయత్నిస్తున్నట్టనిపించింది.

"వస్తానండి" అంటూ నమస్కారంపెడుతూ శేఖర్ సెలవు తీసుకున్నాడు. ఆ వెనకాలే కొన్ని నిముషాల తరువాత సారధి కూడా ఇంట్లోంచి బయటకు నడిచాడు.

* * *

ఈ సంఘటన గుర్తుకి రాగానే కమలకి వళ్ళు జలదరించింది. సారధి ప్రొద్దున చీర ప్యాకెట్ ఆఫీసుకి ఎవ్వరికి తెలియకుండా తీసుకు వెళ్ళడానికి శేఖర్ చేసిన పరిహాసానికి ఏదైనా సంబంధం వుండి వుంటుంది. దీనంతటికీ కారణం సారధి

పోలిక —బిందు






**లక్ష**

రావు దగ్గరికి పరిగెత్తుకొచ్చింది రాధ.

"మన ప్రేమవిషయం మానాన్న గారికి తెలిసిపోయింది. ఇక నీదగ్గర కొస్తారు. నువు కచ్చితంగా లక్ష రూపాయలు డిమాండ్ చెయ్యి. దాంతో చక్కగా బిజినెస్ చేసుకోవచ్చు" టకటకాచెప్పింది రాధ.

—పి. పద్మజ (హైద్రాబాద్)

పోటి (గరల్ఫ్రెండ్)లో రెండవ బహుమతిపొందిన జోకు

దగ్గర పనిచేస్తున్న ఆ క్రొత్త అసిస్టెంటు కారణమన్నమాట. ఆమె ఆకర్షణ సారధిచేత ఈపని చేయించిందన్నమాట. వారిద్దరిమధ్య పరిచయం ఇంతప్రగాఢంగా వుందా.

కమలకి ఈ ఆలోచన రాగానే కాళ్ళక్రింద భూమి తప్పుకొని తనని అగాధంలోనికి ఏదో శక్తి తోసేస్తున్నట్టు అనిపించింది. శరీరంలో నిస్పృహ, అసహాయత పూర్తిగా ఆవరించుకుంటున్నాయి. కాళ్ళలో శక్తి జారిపోతున్నట్టుంది.

కమల సోఫాసెట్టు మీద అచేతనంగా కూలబడ్డాది. ఏమిటీ తెలియని అగమ్యగోచరంగా వున్న పరిస్థితి. సారధి ఆఫీసులో పనిచేసే తీరు ఊహించటానికి ప్రయత్నం చేసింది. సారధి పిఏని పిలిచి వర్కు ఇస్తుంటే ఆమె అతన్ని రాసుకుంటూ ప్రక్కన నిలబడి .... అసహ్యం. కమల ఊహ ఇకముందుకి వెళ్ళలేక పోయింది ఊహాశకటానికి బ్రేకులుపడ్డాయి. ఈ ఊహల్లో ఒక్కొక్క మెట్టు పాతాళం వైపు దారి తీస్తున్నట్టుంది కమలకి.

"మమ్మీ"

బేబి పిలుపుకి ఈ లోకంలోనికి వచ్చింది కమల. బేబి వైపు చూస్తున్నది కాని ఆ చూపుల్లో ఏదో తీరని ప్రదేశాన్ని వెతుకుతూ నిజాన్ని అన్వేషిస్తున్నాయి.

"ప్రక్కింటి వాళ్ళ అమ్మాయి లక్ష్మి వచ్చింది. నేను ఆడుకుం[illegible] వెళ్తున్నాను" జవాబు వినకుం



## ప్రయోగం

సరోజ హోమ్ సైన్స్ విద్యార్థిని రెండు రోజులుగా ఇంట్లో ప్రయోగాలు మొదలెట్టింది.

ఆవేళ —

వంట పూర్తయింది.

"అమ్మా ! నాన్నగార్ని భోజనం రెడీ అయిందని పిలవనా; లేదా భోజనం వడ్డించావని పిలవనా ?" అడిగింది.

"నిన్నటిలాగే వండితే భోజనం తగ పెట్టానని పిలువు" అన్నాడు తమ్ముడు గిరి.

—డా. సత్యప్రసాద్ (భీమవరం)

పోటీలో సాధారణ ప్రచురణకి స్వీకరించిన జోకు

డానే బేబి గెంతుకుంటూ లక్ష్మి వేపు పరుగు తీసేంది.

కమల ఒక నిర్ణయానికి వచ్చింది. సారధిని నిక్కచ్చిగా అడిగి నిజానిజాలు తెలుసుకొని తన ఫ్యూచర్ని నిశ్చయించాలి. 'ఐ హేవ్ కమ్ టు ఎ డెషిషన్' అని మరీ మరీ స్మరించుకు ని మనస్సుని గట్టిపరచుకుంది. ఇప్పుడు ఇంట్లో రభస చేసే కన్నా రాత్రిదాకా వేచి సహనం చూపించడంఎంతో అవసరం.

సారధి సాయంత్రం ఇంటికి వచ్చేటప్పటికి ఎనిమిదిన్నర అయింది. బేబి ఎనిమిది గంటలకే భోంచేసి హోంవర్కు చేస్తూ నిద్రలోనికి జారుకుంది. కమల టి. వి. ముందు కూర్చున్నదేకాని అది చూడాలని ఏమాత్రం ఆసక్తిగాలేదు.

సారధి అసిస్టెంటుని ఒక ఆసాకారిగా చిత్రించుకోడానికి కమల మనస్సు ప్రయత్నం చేస్తున్నది తను ఈ క్రొత్త మనిషికంటే ఏ కోణంలో చూసినా ఎన్నోరెట్లు ఆధిక్యతలోవుంది మరి సారధి ఆమె ఆకర్షణకి లోనవ్వడానికి కారణం ఏమిటో ? శేఖర్ చేసిన పరిహాసంలో నిజం వుందా ? సారధి కమలముందు ఊహాలోకంలో మంచున్నాడు. అతని ముఖాన్ని పరీక్షగా చూసింది. ఏదో మార్పు గోచరిస్తున్నది.

సారధి తలుపులు మూస్తున్న శబ్దానికి ఉలికి పడింది అటు చూస్తే సారధి కనిపించాడు.

"ఏం కమలా ! తలుపులు బార్లా తీసి వున్నాయి. బేబి తలుపులు తీసి వేయటం మర్చిపోయిందా ? బేబి అప్పుడే పడుకున్నట్టుంది. నాకు కాస్త తల నొప్పిగా వుంది. ఓ కప్పు కాఫీ యియ్యి ఆరగంటతరువాత భోజనం చేద్దాం" అంటూ జేబులోనుంచి తలనొప్పి మాత్రతీసి చేత్తో పట్టుకుని సారధి సోఫాసెట్టులో కూలబడ్డాడు.

కమల ఏమాత్రం చలనం లేకుండా వున్న స్థితినుంచి అప్రయత్నంగా వంటగదిలోకి నడిచింది కాఫీ చేస్తున్నంతసేపు తను తీసుకున్న నిశ్చయాన్ని మరీ మరీ మననం చేసుకుంటున్నది. కానీ ఎలా ప్రారంభించాలో పాలుపోటంలేదు. ఎలాగో ఒకలాగ సంభాషణ ఆరంభించాలని నిశ్చయించుకుంది.

కాఫీ కప్పు సారధి ప్రక్కనున్న సైడుటేబిల్ మీద పెట్టి సారధి చూపులనుంచి దూరంగా వుండటానికి అతనివెనుక నిలబడ్డది.

"ఒకవిషయం అడుగుతాను. నిజం చెప్పండి" అప్రయత్నంగా కమల నోటంట మాటలు వెలువడ్డాయి.

"ఊ అడుగు" సారధి మాత్ర వేసుకోవడంలో పూర్తిగా నిమగ్నుడైనాడు. వెనక్కి తిరిగి చూడటానికి ఏ మాత్రం ప్రయత్నం చెయ్యలేదు.

"ప్రొద్దున్న ఈ డ్రాయింగ్ రూములో టేబిలు మీద పెట్టిన చీర మీరు ఆఫీసుకు తీసుకు వెళ్ళారా ?" నిజాన్ని బయటపెట్టాలని కమల మనస్సు ఊరటపడింది.

"నిజమే".అచేతనంగా సారధి నుంచి జవాబు వచ్చింది.

అంతే. కమలకి తల తిరుగుతున్నట్టనిపించింది. తను ఊహించినదంతా నిజమేనన్నమాట. సారధి నిజాన్ని ఇంత తేలిగ్గా ఒప్పుకుంటాడని ఊహించలేదు. అయితే సారధికూడా ఒక డెసిషన్ తీసుకున్నాడన్నమాట. తలమీద పిడుగుపడ్డట్టయింది. కమల గిర్రున తిరిగి బెడ్రూము వైపు పరుగు తీసింది.

సారధికి పరిస్థితి ఏమీ అర్థంకాలేదు. కమల అడిగిన ప్రశ్నలో అంతరార్థం ఎంతకీ కన్పించలేదు. తను కమలని కష్టపెట్టాడా లేక ఒంట్లో బాగులేదా ? ఈ ప్రశ్నలకి సమాధానం కోసం బెడ్రూమువైపు దారితీసాడు. కమల మంచం మీద బోర్లాపడుకుని వెక్కి వెక్కి ఏడుస్తున్నది. ఎంత కన్నీరు పెట్టిందో తలగడమీద పారాడుతున్న నీటిమరక సాక్ష్యంగా నిలిచింది. సారధి చలించిపోయాడు.

"ఏం కమలా ! ఏమయింది. ఒంట్లో బాగో లేదా"

ఈ ప్రశ్న కమలనుంచి జవాబు రాబట్టుకోలేకపోయింది.


"పోనీ అడగబోయిన ప్రశ్నఅయినా పూర్తిగా అడుగు"

కమల ఏడుపు ఒక్కసారిగా ఆగిపోయింది. విసురుగా తలతిప్పి సారధివైపు తీక్షణంగా చూసింది. ఆ చూపుల్లో అగ్నిజ్వాలలువున్నాయి. ఎదురుగా ఏ వస్తువైనా ధ్వంసం చేసే చూపులు మాత్రం సారధికి అర్థంకాలేదు.

"మీరు ఆఫీసుకి ఉల్లాసంగా తీసుకువెళ్ళినచీర సరోజకోసం కొన్న చీరని తెలియదా ? మీ రెవరి

## లొట్టలు

—శశి



కైనా బహుమతి యివ్వాలంటే మీ యిష్టంవచ్చింది కొనండి. మీ జీతం అంతా దానికోసం వినియోగించండి. మేం పస్తులైనా వుంటాం." గొంతు స్వరం తప్పింది.

కమల గొంతు సవరించుకుని నోరు విప్పేలోగా సారధి అందుకున్నాడు.

"కమలా! హేవ్ ఎ హర్ట్! నువ్వు కొన్న చీర సరోజకి పంపిస్తూ అది పూర్తిగా నీ సెలక్షనని, నీకు ఫోన్‌చేసి మిగతా వివరాలు తెలుసుకోవచ్చునని కబురు పంపించాను. ఇది నా తరపు బహుమతిగా పంపించానని గాబోలు నీ దిగులు" సారధి మంచం చివర్న కూర్చుని కమలని బుజ్జగించపోయి కమల మాటలు విని నిశ్చేష్టుడయ్యాడు.

"అంతా అబద్ధం! ఈ బహుమతి ఇంకెవరికో ముట్టింది."

సారధి మాటలు పూర్తిగా వినకుండా విషపు బాణాన్ని వదిలింది కమల. యిప్పుడు చేయిజారిపోయింది. సారధి ఈ కోపానికి కారణం వేరుగా వూహించుకున్నాడు. కాని యిప్పుడు తనుబయట పడ్డది. సారధి మాటలు పూర్తిగా వినే సహనం భగవంతుడు తనకి ప్రసాదించలేదు. కమల మాటలు కమలకే శూలాల్లా గుచ్చుకున్నాయి.

"అయితే నీ అనుమానం ఇంకోటి అన్న మాట!" ఈ మాటలంటూనే సారధి సరోజ ఇంటికి ఫోనులో నెంబరు త్రిప్పాడు.

"హల్లో సరోజా! హౌ ఆర్ యూ! మీ అక్కతో మాట్లాడు" ఫోను కమల చేతికి అందించాడు.

"అయామ్ సారీ కమలా. ప్రొద్దున్నించి ఫోన్ చెయ్యడానికి తీరిక లేకపోయింది. నీవు పంపించిన చీర బ్రహ్మాండంగా వుంది. మా ఆయన కూడా చాలా మెచ్చుకున్నారు. వెరీమెనీ థ్యాంక్స్. ఆయనకి ప్రమోషన్ ఆర్డర్స్ వచ్చాయి అభినందనలు చెప్పడానికి వాళ్ళ బాస్ సతీమణితో వచ్చాడు నీకు తరువాత మళ్ళీ ఫోన్ చేస్తాను" సరోజ ఫోన క్రింద పెట్టేసింది.

కమలకి తనమీద తనకే అసహ్యం కల్గిందన్న భావన మొహంలో స్పష్టంగా కన్పిస్తున్నది. కమల సారధి ముందు అమాంతంగా కృంగిపోయింది. సారధి మహావిగ్రహం ముందు తాను సూక్ష్మరూపం దాల్చింది. భగవంతుడు తన్ను ఈ పాళంగా ఈ లోకంనుంచి తీసుకు వెళ్ళిపోతే ఎంత బాగుండును. ఇటువంటి ఆలోచనలు కల్గుతున్న కమలకు నిజం తెల్సుకున్నందుకు, అనుమానాలు పూర్తిగా విడిపోయి తన కాపురం నిలబడ్డదన్న తృప్తి ఈ పరిస్థితిలో అధారంగా నిలబడింది.

సారధి చిన్నగా నవ్వాడు.

"మూడునెలల క్రితం నేను నిన్ను శంకిస్తున్నానని అనుమానం. ఇప్పుడు నా నడతమీద అనుమానం. వచ్చేనెల ప్రోగ్రాం ఏమిటోముందుగా చెప్తే కాస్త జాగ్రత్త పడతాను"

సారధి చెబుతున్న మాటలు కమలకి అర్థం కాలేదు. అసలు తను ఈ లోకంలోనేలేదు. తల పైకెత్తి సారధితో చూపులు కలపలేక శూన్యంలోలోకి చూడటం మొదలెట్టింది.

"మూడు నెలల్క్రితం నేను కలకత్తా నుంచి నీతో ఫోన్లో మాట్లాడాను జ్ఞాపకం వచ్చిందా. నాల్గోసారి ఫోను చేస్తేకాని నీతో మాట్లాడటానికి వీలుపడలేదు ఎక్కడికి వెళ్ళావని రెండుసార్లు అడిగితే ఎవరింటికో వెళ్ళానని సమాధానం ఇచ్చావు. అది ఎవరియిల్లో నాకు తెలియనివారిదా లేక తెలియకూడని వారిదా అంటే ఫోను కట్ చేశావు. నిన్ను నేను శంకిస్తున్నానని అనుమానపడ్డావు. అప్పుడు ఈ దేవికి నచ్చచెప్పేటప్పుడు పడ్డశ్రమకి ఈ దాసుడికి ఇంకా సేదతీరలేదు. ఇవాళ ప్రొద్దున్న చీర పట్టుకెళ్తున్నప్పుడు నీతో చెప్పేను కాని పనిమనిషి పనివదిలి వెళ్ళిపోతుందేమోనని అనుమానంకొద్దీ దానికి యిస్తున్న నీ భాషణలో నా మాట వినిపించుకున్నట్టులేదు. పోనీలే సరోజ నీతో చెబుతుందికదా అనుకోని వెళ్ళిపోయాను"

అనుమానాలు మంచుతెరల్లా విడిపోయాయి. ఇంత జరిగినా సారధిలో మందహాసం తగ్గలేదు కమల మొహాన్ని చూపుడువ్రేలితో పైకెత్తుతూ— "డియర్! సరోజే కాని నీతో మాట్లాడివుంటే ఈ తలగడ గలేబు ఇంత తొందరలో చాకలివాడికి పంపించడానికి అవసరం పడేదేకాదు". సారధి కమలని నవ్వించడానికి ప్రయత్నించాడు మాటలు కొనసాగిస్తూ.

"నీలోని ఈ అనుమాన పిశాచాల ఆటలకి కారణం ఏమిటో తెలుసా! నీకు బోలెడు కాలం స్పేర్‌గా వుండటమే దీనికి ఒకటే మందు".

సారధి చూపులతో కమల చూపులు కలిపింది. తన చూపుల్లో తీక్షణత లేదు. క్షమార్పణలు అందజేస్తున్నాయి. సారధి చెప్పబోయే మాటల్ని అర్థం చేసుకోడానికి సిద్ధంగా వున్నాయి.

"బేబికి తోబుట్టువు ఇంటికి వస్తే గాని నీకు ఈ ఊహాలోకం ఫ్రీజర్నీ స్టాఫ్ అవదు".

కమల హృదయ ఆర్ధ్రితో నిండిపోయింది. తనకి జన్మజన్మలకీ సారధి కావాలి సారధి గుండెల మీద తల చేర్చింది అతని గుండెల్లోంచి ఎప్పుడూ తీసే కూనిరాగం మరోసారి వినిపించింద.

'వేణుగానమెందుకు అమృతగానమెందుకు
నా మనసులో నీవుంటే మరోధ్యానమెందుకు'

✱



పీఓ

ఎ బి సి డి ల పై ఏదైనా జోకు రాయమని చెప్పారు మాష్టారు.

జగన్ ఇలా రాశాడు.

"ఎ బి బి.
బి. పి. ఓ.
టి పి. కే.
బి.డి.పి ఓ..." అని.

—పద్మ లక్ష్మి (మహబూబ్‌నగర్)

పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు

బంగారం —రమేష్

